

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

సోమవారం 17 నవంబర్ 2025 4 పేజీలు

సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి


# వామ్మో.. చలి..





## - జిల్లాలో పెరిగిన చలి తీవ్రత
## - రాత్రి ఉష్ణోగ్రతలు 10°C కన్నా దిగువకు
## - ఇబ్బంది పడుతున్న పిల్లలు,వృద్ధులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగి జనజీవనంపై ప్రభావం చూపుతోంది. గత మూడు రోజులుగా రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోగా, కొన్నిచోట్ల 10°C కంటే తక్కువగా నమోదయ్యాయి. ఉదయం పూట దట్టమైన పొగమంచు ఏర్పడి విజిబిలిటీ తగ్గిపోయింది. పంటకూలీలు, ఉద్యోగస్తులు, విద్యార్థులు ఉదయం ఇంటి బయటకు వెళ్లడంలో ఇబ్బంది పడుతున్నారు.

2లో

# కూర @ 'గాయులు'

## - కిలో రూ. వందకు తగ్గని కూరగాయలు.
## - కొండెక్కిన టమాటా ధర

**సూర్య వేల్పూర్**

మార్కెట్లో కూరగాయ ధరలు మండిపోతున్నాయి. ధరలు తగ్గేదేలే అంటున్నారు వ్యాపారులు. వినియోగదారులు మాత్రం కొనక తప్పడం లేదు. ఏ రకం కూరగాయలు కొన్న కిలో100 రూపాయలకు తక్కువగా లేదు. రోజువారి మార్కెట్లో ధరలు ఈ విధంగా ఉన్నాయనుకుంటే పొరపాటే వారం వారం జరిగే సంతల్లో కూడా కిలో ధర 100 రూపాయలు పలుకుతున్నాయి. మొన్నటి వరకు టమాట 20 రూపాయల కిలో ఉన్న ధర ఒకేసారి 50 రూపాయల కిలో గా అమ్ముతున్నారు. దొండకాయ, పాలకూర, పచ్చిమిర్చి ,వంకాయ, బెండకాయ,చిక్కుడుకాయ ధరలు ఒకేసారి ఆకాశాన్నంటాయి

2లో



# సిపిఐ వందేళ్ల సభను విజయవంతం చేయాలి

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కష్టజీవుల పార్టీ ప్రజా పోరాటాల పార్టీ. సిపిఐ సిపిఐ వందేళ్ల సభను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రివార న్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం రోజున జిల్లా ఆదివారం రోజున కేంద్రంలోని కొత్త బస్టాండ్ భారీ ర్యాలీ, బహిరంగ సభ రాత్రి 8 గంటలకు నిర్వహిం చడం జరిగింది. ఈ బహిరంగ (మిగతా 2లో)



### జిల్లా పోలీసులు అనైతిక చర్యలకు
# పాల్పడితే శాఖ పరమైన చర్యలు తప్పవు



## - ఏ. విశ్వనాథం , కానిస్టేబుల్‌పై సస్పెషన్ వేటు
## - జిల్లా ఎస్పీయం. రాజేష్ చంద్ర వెల్లడి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఏ. విశ్వనాథం, ,పోలీసు కానిస్టేబుల్-2078 (ప్రస్తుతం గాంధారి PS ) కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఉన్న ఒక బజాజ్ పల్సర్ ద్విచక్ర వాహనంను ఎలాంటి అనుమతి లేకుండా బయటకు తీసుకువెళ్లి తన వ్యక్తిగత (మిగతా 2లో)

# కూర @ 'గాయలు'

**సూర్య వేల్పూర్**

.ఈ ధర పెరుగుదల వల్ల చేసేదేమీ లేక కొనాల్సి వస్తుందని వినియోగదారులు వాపో తున్నారు. కొత్తిమీర ధర తీసుకుంటే 50 గ్రాములకు పది రూపాయలు చొప్పున సంతలో ఇస్తున్నారు . ఈ శీతాకాలంలో అన్ని రకాల దీక్ష లు స్వీకరించే సమయం కనుక స్వాములు సంతలోకి వచ్చి కూరగాయలు కొనడానికి ధరలను చూసి బెంబేలెత్తిపోతున్నారు. మొత్తం సంతలో ఒకే రకమైన ధరకు అమ్మడంతో చేసేదేమీ లేక కొనాల్సి వస్తుందని వినియోగదారులు అంటున్నారు. ఉన్న ధరలో పది రూపాయలు తక్కువ చేసి ఇవ్వాలని వినియోగదారులు కోరగా వ్యాపారులు ససేమిరా అంటున్నారు. రోజువారీగా వాడుకునే కూరగాయలు ఈ విధంగా ఉంటే క్యారెట్లు బీట్రూట్ క్యాప్సికం ధరలు మాత్రం కొనడానికి వీలు లేకుండా ఉన్నాయి. ఈ ధరలపై వ్యాపారులను ప్రశ్నించగా మార్కెట్లో పది రూపాయలకు వ్యాపారం చేయాల్సి వస్తుందని పండించిన రైతులు వ్యాపారస్తులు మాకు ఇదే ధరకు ఇస్తున్నారని సమాధానం చెబుతున్నారు. మార్కెట్లో ఉల్లి రేటు ఆలుగడ్డ రేట్లు మాత్రమే తక్కువ స్థాయిలో కనబడుతున్నాయి. ఏది ముట్టినా ధరలు బగ్గుమంటున్నట్లుగా వినియోగదారులు వాపోతున్నారు. మార్కెట్లో కూరగాయ ధరలు కావాలనే వ్యాపారస్తులు ముఖమ్మడిగా పెంచుతున్నారా లేదా రైతులు ఎక్కువ స్థాయిలో కూరగాయలు పండించడం లేకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంద అన్న విషయం సంశయంగా మారింది. ఏది ఏమైనా కూరగాయ ధరలపై ఒక్కొక్కరు ఒక్కో రీతిలో అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# సిపిఐ వందేళ్ల సభను విజయవంతం చేయాలి

(మొదటి పేజి తరువాయి)

సభకు కామారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి . ఎల్. దశరథ్ అధ్యక్షత వహించగా ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ మాట్లాడుతూ 100 సంవత్సరాలుగా పూర్తి చేసుకున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీని దేశంలో ఇప్పటివరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రజల ఆదరణ పొందిందని సిపిఐ త్యాగం వెలకట్టలేనిదని నిజాం పాలను వ్యతిరేకంగా అనేక పోరాటాలు తెలంగాణ ఉద్యమం పోరాటాలు సాయుధ పోరాటాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీని అదేవిధంగా కామారెడ్డి జిల్లాలో అనేక సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వహించిన చరిత్ర భారత కమ్యూ నిస్టు పార్టీకి ఉన్నదని ఆమె అన్నారు డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే వందల సంవత్సరాల సభను విజయవంతం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంబానీ ఆదరణలకు కేంద్ర ప్రభుత్వం దేశాన్ని మరోసారి తాకట్టు పెడుతుందని అదేవిధంగా నిత్యవసర ధరలు అనేక ప్రజా సమస్యలు పట్టించుకోకుండా హిందుత్వం ఏజెండగా పనిచేస్తుందని అలాగే ప్రజల కోసం పనిచేస్తున్న నక్సలైట్ పార్టీ నాయకులను పట్టుకొని చంపుతున్నారని అడివిలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పి అమిత్ షా మోడీ లు భారతదేశాన్ని మరోసారి అంబానీ ఆదానిచేతిలో కార్పొరేట్ శక్తుల చేతులు పెట్టారని కనీసం ఉద్యోగాలు లేక నిరుద్యోగులు యువకులు ప్రజలు పట్టణాల్లో కూలీలుగా మారారని ఆమె అన్నారు అన్ని రంగాలను ప్రైవేటీకరిస్తూ ప్రశ్నించే గొంతులను అర్బన్ నక్సలైట్ పేరుతో అరెస్టు చేయడం ఎన్కౌంటర్లు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు అదేవిధంగా కామారెడ్డి జిల్లాలో భారీ వర్షంతో రైతు పంటలు వర్షంతో దెబ్బతిన్న ఇప్పటివరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు నష్టపోయిన ప్రజలకు ఇప్పటివరకు ఎలాంటి కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వం నుండి సహకరించలేదని ఆమె అన్నారు అదేవిధంగా ముందు ముందు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు ఈరోజు కామారెడ్డి తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుడు పనిహారం రంగాచారి గారికి కామారెడ్డి మున్సిపల్ వద్ద నివాళులర్పించి అనంతరం నిజం సాగర్ చౌరస్తా చాకలి ఐలమ్మకు నివాళులర్పించి రెండవ రోజు జాతాలు కామారెడ్డిలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి పాటలతో కామారెడ్డి జిల్లా ప్రజలను ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ గారు ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లాఖాద్రి గారు సిపిఐ రాష్ట్ర నాయకులు %ఎ% .భూమయ్య గారు సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్ గారు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దుబాస్ రాములు సిపిఐ జిల్లా నాయకులు కే శ్రీనివాస్ %ఎ% .రాజు రెడ్డి ఎం. దేవయ్య జి. మల్లేష్ ఎం రాజమణి ఎండి రఫీక్ సురేష్ దేవరాజు లక్ష్మణ్ రమేష్ నర్సింలు సందీప్ నాగమణి స్వప్న రేఖ ఈశ్వర్ రాములు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి ఉప్పలయ్య బృందం పాల్గొనడం జరిగింది జిల్లా నుండి ప్రజాసంఘాల నుండి కార్మిక సంఘాల నుండి బస్సు జాత లో పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ నూతన గృహప్రవేశం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణాలు కొనసాగుతున్న దృష్ట అందులో భాగంగా గడసందరాజు అనే లబ్ధిదారుని ఇందిరమ్మ ఇల్లు పూర్తయినందున ఆదివారం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డిలు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాల చిరకాల కోరిక సొంత ఇంటి రానున్న రోజుల్లో మరింత మందికి ఇందిరమ్మలను మంజూరు చేసి ఇల్లు లేని పేదవారు లేకుండా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన అయిన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించమని రానున్న రోజుల్లో మరిన్ని లు కేటాయిస్తామని అన్నారు. లబ్ధిదారు గడసందరాజు ఇద్దరమ్మా గృహం మంజూరు చేసినందున సంతోషం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా విధేయులం ఉంటామని అన్నారు. జీవితంలో సొంత ఇంటి కల నెరవేరడం వల్ల చాలా ఆనందంగా ఉండి అన్నారు. అనంతరం లబ్ధిదారులు ముత్యాల సునీల్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు జాగరియాల చరణ్, తలారి జాన్, గోజూర్ రాజేందర్, గోజూరు రాజేశ్వర్, రాజముత్యం, మహేష్, సంటి ప్రవీణ్, కారోబార్ సంజీవ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**సూర్య- బిక్కనూర్**



లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మండలంలోని రామేశ్వర్ పల్లి మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి చెప్పారు. ఆదివారం సిద్దిపేట జిల్లా నాచారం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి దయతో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, పంటలు కూడా బాగా పండాయని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన వ్యాపారవేత్త పబ్బా కృష్ణమూర్తి ఉన్నారు

## ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రున్ని ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటిన ఎమ్మెల్యే కాటిపల్లి

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



నవంబర్ 16 కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం జంగంపల్లి శివారులో 44 జాతీయ రహదారిపై ఆదివారం హోటల్ దగ్గర గుర్తు తెలియని వాహనం బైకును ఢీకొట్టింది. బైక్ పై వెళ్తున్న వ్యక్తి స్వల్పంగా గాయపడ్డాడు.
దోమకొండలో కార్యక్రమాలు ముగించుకొని తిరిగి వస్తున్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి గమనించి తన వాహనాన్ని ఆపి గాయపడిన క్షత గాత్రుడునీ పరామర్శించారు. అనంతరం గాయపడిన వ్యక్తిని అంబులెన్స్ లో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారని స్థానికులు తెలిపారు.

# వామ్మో ..చలి...

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రాత్రి సమయంలో చలిగాలులు వీస్తుండడంతో వీధులు వెలవెలబోతున్నాయి. అధికారులు ప్రజలు ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. చలి కారణంగా జలుబు, దగ్గు, జ్వరాలు, శ్వాసకోశ సమస్యలు పెరిగే అవకాశం ఉందని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, ఆస్థమా రోగులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

**ప్రజలకు సూచనలు:**

- రాత్రిపూట బయటకు వెళ్లేటప్పుడు స్వెట్టర్లు, రగ్గులు తప్పనిసరిగా ఉపయోగించాలి.
- ఉదయం పొగమంచులో వాహనాలు నడిపేటప్పుడు వేగం తగ్గించాలి.
- ఇంట్లో చిన్నపిల్లలను చలి నుంచి రక్షించేలా బట్టలు వేసి ఉంచాలి.
- సొంతంగా మందులు వేసుకోకుండా వైద్యులను సంప్రదించాలి.
- చలిమంటలు ఉపయోగించినప్పుడు గాలి పోసే సౌకర్యం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

వాతావరణ శాఖ తెలిపిన ప్రకారం, రాబోయే మరికొన్ని రోజులు ఇదే చలి తీవ్రత కొనసాగనున్నట్లు అంచనా. దీంతో జిల్లావాసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు, వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## జిల్లా పోలీసులు అనైతిక చర్యలకు పాల్పడితే శాఖ పరమైన చర్యలు తప్పవు

(మొదటి పేజి తరువాయి)

అవసరాల కోసం ఉపయోగించడమే కాకుండా ప్రషాంత్ అనే వ్యక్తికి చెందిన ఒక మెకానిక్ షాప్ వద్ద ఉంచినాడు. పోలీసు స్టేషన్ లో ఉన్న వివిధ రకాల వాహనాలను చెక్ చేస్తున్న విషయం తెలుసుకున్నవ. విష్వనాథం, పోలీసు కానిస్టేబుల్-2078 ఈ రోజు ఉదయం సమయంలో ఆ వాహనాన్ని తిరిగి తీసుకువచ్చి కామారెడ్డి పోలీస్ స్టేషన్ లో నిలిపి వెళ్లిపోయారు.ఈ విషయం జిల్లా ఎస్పీ కి నివేదిక రావడముతో ఏ. విశ్వనాథం, పోలీసు కానిస్టేబుల్ చేసిన చర్య అత్యంత అభ్యంతరార్ధక మైనదని మరియు పోలీసు శాఖ ప్రతిష్టను అగౌరవపరిచే విధంగా ఉన్నందున సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.
జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత ఉన్న ప్రతి పోలీసు సిబ్బంది నిజాయితీ, నైతికత, నియమాలను కచ్చితంగా పాటించాలి. స్టేషన్‌కు చెందిన వాహనాన్ని అనుమతి లేకుండా వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం పూర్తిగా అనైతికం మరియు విధులకు విరుద్ధం.ఇలాంటి చర్యలపై ఎలాంటి సడలింపు ఉండదు. క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవు.

## అక్లూర్ లో వ్యక్తి అదృశ్యం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అక్లూర్ గ్రామానికి చెందిన గంగం అనిందర్ రెడ్డి వయస్సు 29 సంవత్సరాలు గల వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు. ఈ నెల మూడో తారీఖున ఉదయం 11 గంటల సమయంలో తన ఇంటిలో నుంచి ఆర్మూర్ కు బ్యాంకు పని నిమిత్తం వెళ్తానని తన ఇంటి వద్ద తన తండ్రికి చెప్పి వెళ్లాడని అప్పటినుండి ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల గ్రామాల్లో బంధువుల దగ్గర వెతికి దొరకనందున అతని తప్పి పోయాడని నిర్ధారించుకొని వేల్పూర్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు .తప్పిపోయిన వ్యక్తికి వివాహం జరిగిందని అన్నారు .ఇట్టి వ్యక్తి ఎక్కడైనా కనబడితే వేల్పూర్ పోలీస్ స్టేషన్ లేదా వారి కుటుంబ సభ్యులకు కు సమాచారం ఇవ్వాలని అన్నారు.

## పోలీస్,పాత్రికేయుల క్రికెట్ మ్యాచ్ .

**సూర్య బాన్సువాడ రూరల్.**



జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం పోలీస్ శాఖ, పత్రికా ప్రతినిధుల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. బాన్సువాడ పట్టణ సిఐ తుల శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ మ్యాచ్లో పోలీస్,ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమాజంలో మార్గ దర్శకులుగా నిలుస్తూ, నిజాలను నిర్భయంగా రాస్తూ, ప్రజా గళాన్ని తమ కలంతో వినిపిస్తున్న పాత్రికేయ మిత్రుల పాత్ర చాలా గొప్పదని, ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పాత్రికే యుల సేవలను ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు . కార్యక్రమంలో పత్రికా విలేఖరులు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలకు ప్రజలకు వారదులు విలేకరులు పట్టణ సీఐ నరహరి

## - రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కామారెడ్డి లో జాతీయ ప్రెస్ దినోత్సవం

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వాలకు ప్రజలకు వారదులు విలేకరులని కామారెడ్డి టౌన్ సిఐ బి. నరహరి చెప్పారు. ఆదివారం నాడు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పలువురు ప్రింట్ ఎలక్ట్రానిక్ విలేకరులకు సన్మానించారు. సీనియర్ జర్నలిస్టులు సిద్ధిరాములు, విజయానంద్, శ్రీనివాస్ రెడ్డి తదితరులను శాలువాకప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కామారెడ్డి టౌన్ సీఐ నరహరి మాట్లాడుతూ భారతదేశంలో శాసనం, పరిపాలన, న్యాయవ్యవస్థ ల తర్వాత ఫోర్త్ ఎస్టేట్ గా పత్రిక రంగం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విలేకరుల పాత్ర కీలకమైంది అన్నారు. ప్రస్తుతం పాత్రికేయ వృత్తి కత్తిమీద




సాము లాగా ఉందన్నారు.
వాస్తవాలు రాస్తే చెడుగా భజన వార్తలు రాస్తే మంచిగా కీర్తిస్తున్నారన్నారు. వేతనాలు తక్కువ పని భారం ఎక్కువగా ఉంటుందని అన్నారు. గతంలో లాగా పత్రికా రంగంలో సేవా భావం తగ్గిందని టౌన్ సిఐ చెప్పారు పత్రికలు, ఎలక్ట్రానిక్ జర్నలిజం, కేబుల్ జర్నలిజం, డిజిటల్ జర్నలిజం లలో కొత్త టెక్నాలజీతో వేగంగా మార్పులు వస్తున్నాయన్నారు. మార్పులకు అనుగుణంగా పాత్రికేయులు శిక్షణ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వీడియో జర్నలిజం తో మెరుగైన సమాచారం వస్తుందన్నారు. కొత్త టెక్నాలజీతో పాత్రికేయ రంగం కూడా వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. పబ్లిక్ లీడర్లు గా ఎదగడానికి విలేకరుల సహకారం అవసరమన్నారు. పాత్రికేయులను సన్మానించిన వారిలో రోటరీ క్లబ్ ప్రతినిధులు జైపాల్ రెడ్డి, బాలు, యాచము శంకర్, వెంకటరమణ , కృష్ణ హరి, జిల్లా యువజన క్రీడా అధికారి రంగా వెంకటేశ్వర్ గౌడ్ ,పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు అంబీర్ మనోహర్రావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ వినతికి స్పందించిన కలెక్టర్

## - సెంట్రల్ లైటింగ్ మరియు పట్టణ వీధిలైట్లకు రూ :80 లక్షల నిధుల విడుదల చేసిన కలెక్టర్

## - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్ర శేఖర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతి పత్రం సమర్పించిన వెంటనే సమస్యను పరిష్కరించిన జిల్లా కలెక్టర్ కి సందర్భంగా అభినందనలు తెలియజేశారు.స్పందించిన కలెక్టర్ వెంటనే మున్సిపల్ కమిషనర్ను పిలిపించి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేశారని దాంట్లో భాగంగానే సెంట్రల్ లైటింగ్ మరియు కామారెడ్డి పట్టణంలోనీ స్ట్రీట్ లైట్లకు సంబంధి ంచి ఒక్క పోల్ కూడా బల్బు లేకుండా ఉండకూడదని కలెక్టర్ సూచన చేయడంతో మున్సిపల్ కమిషనర్ అలాగే మున్సిపల్ డిఈ గారు మొత్తం కూడా సెంట్రల్ లైటింగ్ అలాగే స్ట్రీట్ లైట్లు సర్వే చేయించి ఎస్టిమేషన్ తయారు చేయించారని కామారెడ్డి పట్టణానికి మొత్తం కరెంటు వెలుతురు



ఇవ్వడానికి అయ్యే ఖర్చు 80 లక్షలు గా తయారు చేశారని తెలిపారు.ఇట్టి ఎస్టిమేషన్ను కలెక్టర్ వెంటనే అప్రూవల్ ఇచ్చి కామారెడ్డి పట్టణ ప్రజలతోపాటు జిల్లా కేంద్రంకు వచ్చే ప్రజలకు అట్లాగే ఉదయమే లేసి డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ నుండి హౌసింగ్ బోర్డ్ వరకు వాకింగ్ చేసే వాకర్స్కు అట్లాగే మహిళలకు పిల్లలకు అందరికీ ఉపయోగపడే నిర్ణయాన్ని వెంటనే తీసుకున్న జిల్లా కలెక్టర్ కి కామారెడ్డి పట్టణ ప్రజల తరపున హౌసింగ్ బోర్డు ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.కలెక్టర్ ఈ నిర్ణయం వల్ల కామారెడ్డి పట్టణం తోపాటు హైవే మీద ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీ బృందావన్ కాలనీ జి ఆర్ కాలనీ కౌండిన్య కాలనీ వికాస్ నగర్ లక్ష్మీ నగర్ అలాగే కొత్త బస్టాండ్ ఏరియా మున్సిపల్ ఏరియా అన్ని కూడా వెలుగులతో నిండిపోతాయని తెలిపారు. పట్టణంలో ఉన్న అనేక సమస్యలను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకొస్తామని ఇలాగే పరిష్కారా నికి మార్గం చూపి ంచి ప్రజలకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముదాం అరుణ్ కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక, మోహన్ పటేల్, దశరథ్, సత్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిల అధినేత ఆర్ కృష్ణయ్య ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో బీసీల న్యాయసాధన దీక్ష..!

## - జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత

**సూర్య కామారెడ్డి**

తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీల న్యాయసాధన దీక్ష కామారెడ్డి లోని నిజాంసాగర్ చౌరస్తాలో కానిస్టేబుల్ క్రిష్టయ్య ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ ప్రతినిధులు , చింతల శంకర్ నేత మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు న్యాయ బద్ధమైనవని బీసీలకు జనాభా ప్రతిపాదికన 60 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని కానీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 42 శాతానికి కట్టుబడి ఉండి బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు,



మాట్లాడుతూ బీసీలు చేస్తున్న న్యాయ సాధన పోరాటాన్ని అడ్డుకుంటే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకులకు హెచ్చరించారు ,బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాముని సుదర్శన్ బీసీ జేఏసీ కి సంఘీభావం..!కామారెడ్డి జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత ఆధ్వర్యంలో న్యాయ సాధన దీక్ష చేస్తున్న శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సందర్శించి సంఘీభావం తెలిపారు కాముని సుదర్శన్ నేత బీసీల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బీసీ జేఏసీ నాయకులు చింతల శంకర్ నేత, సాప శివరాములు, నీల నాగరాజు, మల్లన్న, సూర్య మల్లేష్, చాకలి రాజయ్య, తుమ్మ మచ్చేందర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజేందర్, రాజీవ్, శ్రావణ్ కుమార్ గౌడ్, మంజుల, భాజా లలిత, మహేష్, అఫ్రోజ్, శీలా సాగర్, ఇర్ఫాన్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో తెరుచుకున్న మెట్లు



**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులో ఉన్న హరిహరపుత్ర అయ్యప్ప ఆలయంలో ఆదివారం రాత్రి మెట్లు తెరిచారు. అయ్యప్ప ఆలయ ప్రధాన పూజారి శివం స్వామి, అయ్యప్ప గురు స్వామి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా 18 మెట్ల వద్ద పడి ముట్టించి ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప మాల ధరించిన స్వాములతో పాటు భక్తులు, పెద్ద ఎత్తున మెట్ల పూజలో పాల్గొన్నారు. పూజల అనంతరం మెట్లను తెరిచారు. ఈ సందర్భంగా మెట్ల వద్ద పెద్ద ఎత్తున భజన అయ్యప్ప నామస్మరణంతో ఆలయ ప్రాంతం మారుమ్రోగింది.ఈ సందర్భంగా గురుస్వామి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది నవంబర్ 16న అయ్యప్ప ఆలయం వద్ద గల 18 మెట్లను తెరవడం జరుగుతుందని చెప్పారు. అయ్యప్ప మాల ధరించి 41 రోజులు కఠోర దీక్షతో ఉన్న స్వాములు ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు వెళ్ళని అయ్యప్ప స్వాములు, మెట్ల ద్వారా ఆలయానికి వెళ్లి మాలతీస్తారని చెప్పారు . తెరిచిన అయ్యప్ప మెట్లను డిసెంబర్ 27 న మూసి వేయడం జరుగుతుందన్నారు. అనంతరం మళ్లీ జనవరి 1న తెరిచి జనవరి 21 మూసివేస్తారని తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతు రత్నకు దరఖాస్తుల అహ్వానం

**సూర్య మోపాల్**

తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేసన్. ఎషియన్ పీజీపీఆర్ సొసైటీ ఫర్ సస్టేయినబుల్ అగ్రికల్చర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఏడాది రైతు రత్న అవార్డుకను అందజేయనున్నట్లు తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంబాబు పేర్కొంన్నారు. సుస్థిర సేంద్రియ, వినూత్న వ్యవసాయంలో విశిష్ఠ సేవలు అందిస్తున్న రైతులకు అందిస్తామని తెలిపారు. అర్హులైన రైతులు తమ దరఖాస్తులను సంబంధిత మండల వ్యవసాయ అధికారులకు లేదా జిల్లా అధికారులకు ఈ నెల 20వ తేదీలోగా అందజేయాలనీ తెలిపారు. మరిన్ని వివరాలకు రాష్ట్ర నాయకులు మహేందర్ (8977752450). కార్యదర్శి నర్సయ్య (8977752449). సంప్రదించాలని కోరారు.

# కొందరు రైతుల ముసుగులో బెదిరింపులకు పాల్పడుతున్నారు

**సూర్య- బిక్కనూర్**

కొందరు రైతుల ముసుగులో తనపై బెదిరింపులకు పాల్పడుతున్నారని పట్టణానికి చెందిన పెద్దబచ్చగారి శ్రీధర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ఒకవైపున వరి ధాన్యాన్ని ఆరబెట్టిన రైతులు తన ఇంటి



నుండి కారును తీయనీయకుండా వరి ధాన్యపు కుప్పను పొయ్యడమే కాకుండా తనపై దురుసుగా ప్రవర్తించారని, దీంతో తాను పనుల నిమిత్తం వెళ్లేందుకు కారు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆయన చెప్పారు. రైతులకు మానవత్వంతో తాను ధాన్యం ఆరబెట్టుకునేందుకు పూర్తిగా సహకరిస్తే, కొందరు తన ఇంటి ముందు ధాన్యపు కుప్పను పోసి ఇప్పటివరకు తీయకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆయన వాపోయారు. పోలీస్ సిబ్బంది కలుగజేసుకొని తన ఇంటి ఎదుట పోసిన వరి ధాన్యపు కుప్పను తొలగించాలని ఆయన కోరారు

# ఆత్మీయ సమ్మేళనంలో మెజీషియాన్

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని కంచర్ల గ్రామానికి చెందిన మెజీషియాన్ సంతోష్ ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో నిర్వహించిన కుమ్మరి శాలివాహన ఆత్మీయ సమ్మేళనంలో మ్యాజిక్ షో మరియు యాంకరింగ్ తో అలరించారు. ఈ సందర్భంగా కుమ్మరి శాలివాహన సంఘ సభ్యులు సంతోష్ ను అభినందించారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్ణ చందర్,ఎన్ఆర్ఐ గీత, కొలిచలం రాజేశ్వరి, విజయ,భ్రమయ్య,నవీన్, దారిపల్లి వీరబాబు, కేఎస్పీ టీమ్ సభ్యులు ఉన్నారు.

# పట్టించుకోని మున్సిపల్ అధికారులు

## - సొంత ఖర్చులతో పొదలను క్లియర్ చేసుకున్న కాలనీవాసులు

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలోని పలు కాలనీలలో పరిస్థితి ఏ విధంగా ఉంది అంటే ఇండ్ల మధ్యల కాలిఫ్లాట్లలో రోడ్డుకు ఇరువైపులా పొదలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ఇండ్ల మధ్య పొదలతో ఇబ్బంది పడుతున్న



కాలనీవాసులు సొంతంగా కాలనీవాసులు ట్రాక్టర్ పెట్టి ఇండ్ల మధ్య పొదలను క్లియర్ చేసుకొని పాములు తేళ్ల నుండి పందులు కుక్కల నుండి కొంతవరకు దొంగల నుండి ఇబ్బంది లేకుండా సొంత ఖర్చులతో గుబురుగా ఉన్నటువంటి పొదలను, విద్యానగర్లో, మధురానగర్ లో క్లియర్ చేసుకున్నారు కనీసం మున్సిపల్ సిబ్బంది ఇప్పుడైనా పట్టణ వాసులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రోడ్డుకు ఇరువైపులా మరియు ఇళ్ల మధ్యలో ఉన్నటువంటి పొదలను క్లియర్ చేసి రక్షణ కల్పించాలని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# కరీంనగర్ IMA ఆధ్వర్యంలో హీమోఫీలియా అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ IMA మరియు హీమోఫీలియా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (HFI) సంయుక్తంగా %×హీూ% హాల్లో హీమోఫీలియా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా సుమారు 70 మంది రోగులు, పిల్లలు పాల్గొని తామెదుర్కొంటున్న సమస్యలను వైద్యులతో పంచుకున్నారు. రక్తస్రావం జరిగినప్పుడు అవసరమయ్యే డెఫిషియెంట్ ఫ్యాక్టర్‌ను అందించే చికిత్సా కేంద్రాన్ని సిటీ హాస్పిటల్‌లో ఉచిత ట్రాన్స్ఫ్యూషన్ సౌకర్యంతో ఏర్పాటు చేస్తామని




డాక్టర్ వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆదర్శ హాస్పిటల్స్, మీనాక్షి హాస్పిటల్స్ కూడా సహాయం చేయడానికి ముందుకు వచ్చాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర IMA జాయింట్ సెక్రటరీ డాక్టర్ రామ్‌కిరణ్ మాట్లాడుతూ, భారీ అవగాహన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో IMA అధ్యక్షురాలు డాక్టర్ ఏ. శైలజ, సెక్రటరీ డాక్టర్ మహేశ్ బాబు, జాయింట్ సెక్రటరీ డాక్టర్ వర్షి, డాక్టర్ నవీనా, డాక్టర్ సునీల్‌రాజ్, డాక్టర్ మనసా, డాక్టర్ దామోదర్, డాక్టర్ మల్లికార్జున పాల్గొని సూచనలు అందిస్తూ, హీమోఫీలియా బాధిత కుటుంబాలకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## కార్యకర్త పాడే మోసిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**- కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షుల అంతక్రియ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్**

**- సతీష్ గారి పాడే మోస్తూ భావోద్వేగం అయిన ఎమ్మెల్యే**

**సూర్య కామారెడ్డి టౌన్**



తాడ్వాయి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సతీష్ గారు ఈరోజు ఉదయం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు తాడ్వాయి మండలం దేవాయిపల్లి గ్రామంలో జరిగిన అంతక్రియల కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాడే మోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలుపులో సతీష్ కృషి మరువలేనిది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మంచి నాయకుడిని కోలిపోయింది అని అన్నారు, పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## తెలంగాణ రైతులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు

**సూర్య కోనరావుపేట**



జర్మనీ వ్యవసాయ అధ్యయన పర్యటనలో పాల్గొన్న తెలంగాణ రైతులను మాజీ ఎమ్మెల్యే డా. చెన్నమనేని రమేష్ బాబు అభినందించారు. డిజిటల్ వ్యవసాయం, సాంకేతికత, కార్మిక లోటు వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. కోనరావుపేట మండల రైతులు దుంపటి నాగరాజు, శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి చేసిన ప్రజెంటేషన్లను ఆయన ప్రశంసించారు. జర్మనీ ప్రోనోఫర్ ఎగ్జిబిషన్‌లో తెలుగువారి ప్రాక్టికల్స్ ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో సేవ్స్ ఎన్జీవో ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**సూర్య కోరుట్ల టౌన్**

క్రీడలు దేహదారుఢ్యంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తా యని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఖో ఖో పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందిస్తూ ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడాకారుల కోటను త్వరలోనే భర్తీ చేసే ఆలోచనతో ఉందని అన్నారు.

## నేడు పటేల్ జయంతి వార్షిక ఉత్సవాలు

**సూర్య హుజురాబాద్**



ఈనెల 17వ తేది సోమవారం హుజురాబాద్ లో సర్దార్ వల్లాభాయ్ పటేల్ 150 జయంతి వార్షిక ఉత్సవాల్లో భాగంగా యూనిటీ మార్చ్ ప్రోగ్రామ్ లను విజయవంతం చేయాలని జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19 న హుజురాబాద్ లో జరిగే కరీంనగర్ పార్లమెంట్ స్థాయి బూత్ కార్యకర్తల సమ్మేళనం జరుగుతుందన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పార్లమెంట్ పరిధిలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యదర్శి, సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకి వెళ్లేందుకు చేపట్టాల్సిన కార్యచరణ పై కరీంనగర్ ఎంపి, కేంద్ర మంత్రి బండి సంజయ్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశనం చేస్తారని అన్నారు. రెండేళ్లుగా అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలన, ఆరు గ్యారంటీల మోసాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టడానికి, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడానికి హుజురాబాద్ లో బుధవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మండల అధ్యక్షులు రాముల కుమార్, రాజు, బత్తిని నరేష్, ఆకుల రాజేందర్, గంగిశెట్టి ప్రభాకర్, నాయకులు యాదిరెడ్డి, యాంసాని శశిధర్, సబ్బని రమేష్, కొండాల్ రెడ్డి, వినయ్, మహేష్, తిరుపతి రెడ్డి, ప్రభాకర్, గణేష్, తూర్పాటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కమ్మవారి వనభోజన మహోత్సవం

**సూర్య సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా కమ్మ వికాస వేదిక ఆధ్వర్యంలో సానా రామకృష్ణారెడ్డి గార్డెన్స్ లో కార్తీక వనభోజనాలు కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు కమ్మ వికాస వేదిక సభ్యులు పెద్దపల్లి, మంథని, గోదావరిఖని, మారుతీ నగర్, ప్రశాంత్ నగర్, శ్రీరామ్ నగర్, 8వ కాలనీ నుంచి 300 కుటుంబాలకు పైగా హాజరైనారు. పిల్లలు పెద్దలు ఆటపాటలతో, ఆనంద పరవశంతో, దంపతుల పరిచయంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం సానా రామకృష్ణారెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, మన్నె రవి, కంటపూడి రామకృష్ణ ,సూర్యదేవర వెంకటేశ్వరరావు, జ్యోతి, శివరామకృష్ణ, యార్లగడ్డ రాంబాబు, భాను ప్రసాద్, బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

## వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో కార్తీక వనబోజనాలు

**సూర్య జగిత్యాల టౌన్**

జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన కార్యక్రమం నెరేళ్ల లోని సాంబశివుని గుడి వద్ద ఆదివారం నిర్వహించారు.

## ఆల్ ఇండియా పోటీల్లో మహిళా రెస్క్యూ టీం ప్రతిభ కనబర్చాలి

**-పర్సనల్ జీఎం కవితనాయుడు**

**సూర్య సెంటినరీ కాలనీ**



మహిళా రెస్క్యూ టీం జట్టు సభ్యులు ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ కాంపిటీషన్ లో విజేతలుగా నిలవాలని కొత్తగూడెం కార్పొరేట్ పర్సనల్ జీఎం కవితనాయుడు అన్నారు. ఆర్జీ-2 రెస్క్యూ స్టేషన్ లో ఆదివారం మహిళా రెస్క్యూ సిబ్బంది తో ఆమె మాట్లాడారు. అదే విధంగా పురుషుల జట్టు కూడా విజేతలుగా నిలవాలని ఆమె ఆశించారు. డిసెంబర్-01వ తేదీ నుండి 07వ తేదీ వరకు నాగపూర్ లో ఏఓఐఎల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డా.రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు రత్నకు దరఖాస్తుల అహ్వానం

**సూర్య మోపాల్**

తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేసన్. ఎషియన్ పీజీపీఆర్ సొసైటీ ఫర్ సస్టేయినబుల్ అగ్రికల్చర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఏడాది రైతు రత్న అవార్డుకను అందజేయనున్నట్లు తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంబాబు పేర్కొంన్నారు. సుస్థిర సేంద్రియ, వినూత్న వ్యవసాయంలో విశిష్ఠ సేవలు అందిస్తున్న రైతులకు అందిస్తామని తెలిపారు. అర్హులైన రైతులు తమ దరఖాస్తులను సంబంధిత మండల వ్యవసాయ అధికారులకు లేదా జిల్లా అధికారులకు ఈ నెల 20వ తేదీలోగా అందజేయాలనీ తెలిపారు. మరిన్ని వివరాలకు రాష్ట్ర నాయకులు మహేందర్ (8977752450). కార్యదర్శి నర్సయ్య (8977752449). సంప్రదించాలని కోరారు.

## కొందరు రైతుల ముసుగులో బెదిరింపులకు పాల్పడుతున్నారు

**సూర్య- బిక్కనూర్**

కొందరు రైతుల ముసుగులో తనపై బెదిరింపులకు పాల్పడుతున్నారని పట్టణానికి చెందిన పెద్దబచ్చగారి శ్రీధర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ప్రధాన రహ దారిపై ఒకవైపున వరి ధాన్యాన్ని ఆరబెట్టిన రైతులు తన ఇంటి నుండి కారును తీయనీయకుండా వరి ధాన్యపు కుప్పను పొయ్యడమే కాకుండా తనపై దురుసుగా ప్రవర్తించారని, దీంతో తాను పనుల నిమిత్తం వెళ్లేందుకు కారు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆయన చెప్పారు. రైతులకు మానవత్వంతో తాను ధాన్యం ఆరబెట్టుకు నేందుకు పూర్తిగా సహకరిస్తే, కొందరు తన ఇంటి ముందు ధాన్యపు కుప్ప ను పోసి ఇప్పటివరకు తీయకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నానని ఆయన వాపోయారు. పోలీస్ సిబ్బంది కలుగజేసుకొని తన ఇంటి ఎదుట పోసిన వరి ధాన్యపు కుప్పను తొలగించాలని ఆయన కోరారు

## ఆత్మీయ సమ్మేళనంలో మెజీషియాన్

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని కంచర్ల గ్రామానికి చెందిన మెజీషియాన్ సంతోష్ ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్తుపల్లిలొ నిర్వహించిన కుమ్మరి శాలివాహన ఆత్మీయ సమ్మేళనంలో మ్యాజిక్ షో మరియు యాంకరింగ్ తో అలరించారు. ఈ సందర్భంగా కుమ్మరి శాలివాహన సంఘ సభ్యులు సంతోష్ ను అభినందించారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్ణ చందర్,ఎన్ఆర్ఐ గీత, కొలిచలం రాజేశ్వరి, విజయ,భ్రమయ్య,నవీన్, దారిపల్లి వీరబాబు, కేఎస్పీ టీమ్ సభ్యులు ఉన్నారు.

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలోని పలు కాలనీలలో పరిస్థితి ఏ విధంగా ఉంది అంటే ఇండ్ల మధ్యల కాలిఫ్లాట్లలో రోడ్డుకు ఇరువైపులా పొదలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ఇండ్ల మధ్య పొదలతో ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులు సొంతంగా కాలనీవాసులు ట్రాక్టర్ పెట్టి ఇండ్ల మధ్య పొదలను క్లియర్ చేసుకొని పాములు తేళ్ల నుండి పందులు కుక్కల నుండి కొంత వరకు దొంగల నుండి ఇబ్బంది లేకుండా సొంత ఖర్చులతో గుబురుగా ఉన్నటువంటి పొదలను, విద్యానగర్లో, మధురానగర్ లో క్లియర్ చేసుకున్నారు కనీసం మున్సిపల్ సిబ్బంది ఇప్పుడైనా పట్టణ వాసులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రోడ్డుకు ఇరువైపులా మరియు ఇళ్ల మధ్యలో ఉన్నటువంటి పొదలను క్లియర్ చేసి రక్షణ కల్పించాలని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.